క్లుప్తంగా

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందిస్తున్న కరణం వెంకటేష్

వేటపాలెం: మండల పరిధిలోని కొత్తపేటకి చెందిన కావూరి సితార పాపకి మంజూరైన రూ. 10 లక్షలు సీఎం రిలీఫ్ చెక్కును కుటుంబ సభ్యులకు నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ బుధవారం అందించారు. అయన మాట్లాడుతూ ఇటీవల నిజాంపట్నానికి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని పాప తండ్రి పవన్ కలిసి తమ కూతురు ఆరోగ్యం బాగు చేయించుకోవడానికి ఆర్థిక సహకారం అందించాలని కోరారు. వెంటనే స్పందించిన సీఎం.. సహాయం అందించాలని ఆధికారులను ఆదేశించారు. కాగా చెక్కును పాప తండ్రికి అందజేశారు. నాదెండ్ల కోటేశ్వరరావు, చిలుకోటి శ్రీను, యాతం మేరీ బాబు, దివి జయరావు పాల్గొన్నారు.

జాబ్ చార్ట్ అమలు చేయాలి

చీరాల రూరల్: రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న వార్డు పారిశుద్ధ్య, పర్యావరణ కార్యదర్శులకు ప్రభుత్వం ఇచ్చిన జాబ్ చార్టులను అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్ అన్నారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ రామచంద్రా రెడ్డికి వినతి పత్రం అందజేశారు.

మోటార్ బైక్‌ను ఢీ కొట్టిన కారు



ప్రమాదంలో గాయపడిన అయ్యప్ప

వేటపాలెం: వేగంగా వచ్చిన కారు మోటార్ బైక్‌ను ఢీ కొట్టిన సంఘటనలో బైక్ నడుపుతున్న వక్తికి తీవ్రగాయాల పాలయ్యాడు. వేటపాలెం బైపాస్ రోడ్డు జంక్షన్ వద్ద బుధవారం సంఘటన చోటు చేసుకుంది. వివరాలు గుంటూరు వైపు నుంచి ఒంగోలు వెళుతున్న కారు అదే సమయంలో చల్లారెడ్డిపాలెం కొణిజేటి చేనేతపురి కాలనీకి చెందిన బట్టా అయ్యప్ప మోటార్ బైక్ పై చీరాల వైపు వెళుతున్నాడు. ఎదురుగా వచ్చిన కారు మోటార్ బైక్‌ను ఢీ కొట్టడంతో బైక్ నడుతున్న వ్యక్తి ఎగిరి రోడ్డు పక్కన మార్జిన్‌లో పడ్డాడు. దీంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. మెరుగైన వైద్యం కోసం గుంటూరు వైద్యశాలకు తరలించారు. ఎస్సై జి. సురేష్ పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఆటో యూనియన్ కార్యవర్గం ఎంపిక

కారంచేడు: మండల కేంద్రంలో బుధవారం ప్రసన్నాంజనేయ ఆటో వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి సీహెచ్ మజుందర్ హాజరయ్యారు. మండల ఆటో వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షునిగా పి. కొండయ్య, అధ్యక్షునిగా ఆవులమంద వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా దేవరకొండ రాంబాబు, కరుణాకరన్, ప్రధాన కార్యదర్శిగా బీమవరపు గోపి, కార్యదర్శులను ఎన్నుకున్నారు.

వృద్ధ కళాకారులకు సన్మానం

అద్దంకి రూరల్: రోటరీక్లబ్‌ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో కస్తాల శ్రీనివాసరావు సౌజన్యంతో బుధవారం రాత్రి స్థానిక గీతా మందిరంలో వివిధ చేతి వృద్ధ కళాకారులు 15 మందికి ఒకేషనల్ ఎక్సలెన్సీ అవార్డులు అందజేశారు. సంది రెడ్డి శ్రీనివాసరావు, చిన్ని మురళీ కృష్ణ, తమ్మన శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ధర్నా జయప్రదం చేయండి

అద్దంకి రూరల్: ఉపాధి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈనెల 5న కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తంగిరాల వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం చెరుకుంపాలెంలో ఉపాధి కార్మికుల పర్యటనలో భాగంగా ధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు.



ఏల్చూరులో పూజలు చేస్తున్న చైతన్య , బూచేపల్లి



వేటపాలెం: చెన్నకేశవ స్వామికి పూజలు చేస్తున్న పోతుల సునీత



రావినూతలలో అలంకరించిన కోదండరామస్వామి దేవస్థానం

ఆలయాల్లో ఆధ్యాత్మిక శోభ

● దేశమ్మ తల్లి దేవాలయంలో చైతన్య, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి పూజలు

సంతమాగులూరు (అద్దంకి): ఏల్చూరులో దేశమ్మ తల్లి ప్రతిష్ఠ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య, దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అమ్మవారికి కొబ్బరికాయలు కొట్టి, పసుపు కుంకుమతో పూజలు చేశారు. కమిటీవారు అన్నదానం నిర్వహించారు.

వైభవంగా ధ్వజ స్తంభ పునః ప్రతిష్ఠ

వేటపాలెం: స్థానిక ఒన్‌వే రోడ్డులో గల శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి దేవస్థానంలో ధ్వజ స్తంభ పునః ప్రతిష్ఠ మహోత్సవం బుధవారం వైభవంగా నిర్వహించారు. పర్ణ శాలలో వేద పండితులు హోమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణలో గల పురాతన ధ్వజస్తంభం శిథిలావస్థకు చేయడంతో దాన్ని తొలగించి నూతనంగా తయారు చేసిన రాతి ధ్వజ స్తంభాన్ని ప్రతిష్ఠించారు. ఎన్ఆర్ఐ కోడూరి కిరణ్ ఆర్థిక సహకారం అందజేశారు. ఎమ్మెల్సీ పోతుల సునీత, వైఎస్సార్ సీపీ చీరాల ఇన్‌చార్జి కరణం వెంకటేష్, పూజలు చేశారు.

కోదండ రామస్వామి విగ్రహ ప్రతిష్ఠ నేడు

మేదరమెట్ల: రావినూతలలో శ్రీరామ డెవలప్‌మెంట్ సొసైటీ, గ్రామస్తుల సహకారంతో నూతనంగా నిర్మించిన కోదండరామస్వామి దేవస్థానం ప్రతిష్ఠ కార్యక్రమం గురువారం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. కోదండరామస్వామి, సీతాదేవి, లక్ష్మణ, హనుమంతుడు విగ్రహాలను ప్రతిష్ఠిస్తామని చెప్పారు.

కన్నుల పండువగా కల్యాణం

మేదరమెట్ల: కొరిశపాడు మండలం పమిడిపాడు పంచాయతీ పరిధిలోని కృష్ణంరాజువారిపాలెం (రెడ్డిపాలెం)లో కొలువైయున్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం 19వ వార్షిక తిరునాళ్ల కన్నుల పండువగా జరిగాయి. మే 29 నుంచి ఆలయ ప్రాంగణంలో పలు రకాల పూజలు, హోమాలు నిర్వహించారు. మే 31 అయిన గురువారం వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణం జరిగింది. మాజీ శాసన సభ్యుడు బాచిన చెంచుగరటయ్య దంపతులు పూజలు చేశారు.

వేడుకగా వేణుగోపాల స్వామి పునఃప్రతిష్ఠ

ఇంకొల్లు (చినగంజాం): శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి విగ్రహ పునః ప్రతిష్ఠ చింతలపాలెంలో బుధవారం వేడుకగా నిర్వహించారు. ఐదు వందల సంవత్సరాల క్రితం నిర్మించిన ఆలయాన్ని గ్రామస్తులు దేశ, విదేశాల్లో స్థిరపడిన వారు భక్తులు సహాయ సహకారాలతో పునః నిర్మించారు. ఆలయంలో శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి విగ్రహ పునః ప్రతిష్ఠ జరిగింది. యాచమనేని సుధాకర్ పర్యవేక్షణలో నిర్మించిన ఆలయంలో పూజలు నిర్వహించాయి.

వైభవంగా ఆలయ ప్రతిష్ఠ

జె.పంగులూరు: కొండమూరులో శ్రీభమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆలయ పునః ప్రతిష్ఠ మహోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. దేవస్థానం చైర్మన్ భీమనాథం వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ సుమారు రూ. 25 లక్షలు గ్రామస్తుల సహకారంతో సమకూర్చుకున్నామని తెలిపారు. అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ బండి శివకుమారి, నాయకులు గంగిరెడ్డి వెంకట రెడ్డి, ఓరుగంటి అంజిరెడ్డి, వెంకటరెడ్డి, భీమనాథం సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



మేదరమెట్ల: కల్యాణ వేడుకల్లో పాల్గొన్న భక్తులు



జె.పంగులూరు: ప్రత్యేక పూజలు చేస్తున్న కృష్ణ చైతన్య



వేటపాలెం:పూజలు చేస్తున్న కరణం వెంకటేష్



మేదరమెట్ల: కృష్ణంరాజువారిపాలెం కల్యాణ వేడుకల్లో బాచిన చెంచుగరటయ్య దంపతులు



ఇంకొల్లు: కల్యాణం నిర్వహిస్తున్న వేద పండితులు

సంస్కరణల బాట పట్టించిన జగనన్న

కారంచేడు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు పూర్తి అయిన సందర్భంగా కారంచేడు అంబేడ్కర్‌నగర్ కాలనీ సెంటర్ నుంచి పర్చూరు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు అధ్యక్షతన జరిగిన ర్యాలీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పర్చూరు సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్ మాట్లాడారు. ఒక్క రోజులో సుమారు 56వేల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, జెడ్పీటీసీ సభ్యురాలు యార్లగడ్డ రజనీ శ్రీనివాసరావు, పర్చూరు మాజీ ఏఎంసీ చైర్మన్ పోలూరి శివారెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దండా చౌదరిబాబు, యార్లగడ్డ పాపారావు, యార్లగడ్డ శ్రీకాంత్, మండల కోఆప్షన్ మెంబర్ ముల్లా నూర్ అహ్మద్, గడ్డం మస్తాన్‌వలీ, అడపా సుధాకర్‌రెడ్డి, గోగినేని సతీష్ పాల్గొన్నారు.

హామీలన్నీ నెరవేర్చిన సీఎం జగన్

పర్చూరు (చినగంజాం): సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలన్నీ నెరవేర్చారని పర్చూరు నియోజక వర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణ మోహన్ అన్నారు. ప్రభుత్వ పాలన నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని కారంచేడు నుంచి పర్చూరు బొమ్మల సెంటర్ వరకు సుమారు 1000కి పైగా బైకులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. పర్చూరు మార్కెట్ యార్డులో కేక్‌ను కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అండ్ మీడియా చెప్పే అసత్య మాటలు ప్రజలు నమ్మవద్దని కోరారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో 175 సీట్లు సాధించడం ఖాయమన్నారు. అలాగే వంగవీటి మోహన రంగా విగ్రహానికి నివాళి అర్పించారు. కారంచేడు ఎంపీపీ నీరు కట్ట వాసుబాబు, మేకా ఆనందకుమారి, కన్వీనర్లు పఠాన్ కాలేషావలి, కఠారి అప్పారావు, బండారు ప్రభాకరరావు, దండా చౌదరి, జిల్లా వక్ఫ్‌బోర్డు కార్యదర్శి గడ్డం మస్తాన్‌వలి, గాదె సురేష్, తోకల కృష్ణ మోహన్, పోలూరి శివారెడ్డి, అప్పయ్య చౌదరి, మల్లా శ్రీనివాసరావు, ఆకుల హేమంత్, జంగా అనిల్, ఎర్రాకుల తిరుమలేశ్వరరావు, రాంబాబు, ఉప్పలపాటి అనిల్, బాటి రామకృష్ణ, జెడ్పీటీసీ యార్లగడ్డ రజని పాల్గొన్నారు.



పర్చూరులో ఆమంచితో పార్టీ నేతలు



కారంచేడు కాలువ సెంటర్ ర్యాలీలో పాల్గొన్న ఆమంచి

ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయం



సంక్షేమ పథకాలు వివరిస్తున్న కృష్ణ చైతన్య

సంతమాగులూరు (అద్దంకి రూరల్): ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయమని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. బుధవారం మండలంలోని కొమ్మాలపాడు గ్రామంలో నాలుగో రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాల గురించి తెలుసుకున్నారు. ఆర్థిక సంక్షోభంలో కూడా సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నదేనన్నారు. జగనన్న పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. జెడ్పీటీసీ సభ్యులు, మండల కన్వీనర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

పొగాకుతో జీవితం నాశనం



చినగంజాంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

చినగంజాం: పొగాకు, పొగాకు ఉత్పత్తులైన చుట్ట, బీడీ, సిగరెట్. గుట్కా తదితర పదార్థాల వినియోగం వలన రకరకాల క్యాన్సర్‌లు వ్యాపిస్తాయని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ ఎస్. విజయభాస్కర్ హెచ్చరించారు. బుధవారం పొగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఊపిరితిత్తులు రక్త క్యాన్సర్‌కు గురి అవుతారని, జీర్ణకోశ మూత్ర పిండాలు, నోటి క్యాన్సర్‌లు కూడా సంభవిస్తాయని అవగాహన కల్పించారు. పొగాకు ఉత్పత్తుల వాడకం వలన శరీరంలో ప్రతి అవయవం విషపూరితమై జీవితాన్ని నాశనం చేస్తుందని తెలిపారు. వైద్యాధికారి సాయి చరణ్, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్. హరిప్రసాద్, పీహెచ్ఎన్ బేబి, హెల్త్ సూపర్ వైజర్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. సంతరావూరులో డాక్టర్ కె. కీర్తి సరోజ్, బి. నాగేంద్ర తదితరులు నిర్వహించారు.

మార్టూరు: ద్రోణాదుల ప్రాథమిక ఆరోగ కేంద్రంలో డాక్టర్ దివ్యలహరి, సూపర్ వైజర్ నారాయణమ్మ సిబ్బంది శైలజ ప్రతిజ్ఞ పూనారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కార్మికులకు అవగాహన కల్పించారు. రోటరీ అధ్యక్షులు కొర్రపాటి కాజారావు, ట్రెజరర్ గరిమీడి శ్రీనివాసరావు, ఏరియా యూత్ చైర్మన్ రావి అంకమ్మచౌదరి, సెక్రటరీ మద్దుమాల కోటేశ్వరరావు, రోటరీ సభ్యులు చెరుకూరి నాగేశ్వరరావు, గాలిగంగాధర్‌రావు, వేముల వెంకట లక్ష్మణరావు పాల్గొన్నారు.

స్వర్ణ (కారంచేడు): పొగాకు ఉత్పత్తి కారకాలను తరిమికొట్టడం వలన క్యాన్సర్, ఊపిరితిత్తుల వ్యాధులను దూరం చేయవచ్చని స్వర్ణ పీహెచ్‌సీ డాక్టర్ హస్మప్రియ అన్నారు. హెచ్ఈ మీనాకుమారి, బయ్యా శంకర్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వేటపాలెం: పొగాకు హానికరం అని వైద్యాధికారి ప్రభాకర్‌రావు హెచ్చరించారు. గుట్కాని ప్రభుత్వం పూర్తిగా నిషేధించిందని తెలిపారు. ఎంపీహెచ్ఓ శేషుబాబు, డీపీఎం వెంకటేశ్వరరావు, పిచ్చయ్య, గురవమ్మ పాల్గొన్నారు.

బల్లికురవ: గుంటుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి రమీజ్ అహ్మద్ బుధవారం అవగాహన ర్యాలీలు, ప్రతిజ్ఞలు చేయించారు. సూపర్‌వైజర్ శ్రీనివాసరావు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ప్రజల వద్దకు సంక్షేమ పథకాలు



గ్రామ వలంటీర్లను సన్మానిస్తున్న ఆసోది బ్రహ్మానంద రెడ్డి

చినగంజాం: గ్రామ వలంటీర్ వ్యవస్థతో రాష్ట్రంలో ప్రజలకు నేరుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను వలంటీర్లు అందిస్తున్నారని మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కొత్తపాలెం సర్పంచ్ ఆసోది బ్రహ్మానందరెడ్డి అన్నారు. బుధవారం కొత్తపాలెం సచివాలయం పరిధిలో ప్రభుత్వం గ్రామ వలంటీర్‌లకు అందజేసిన పురస్కారాలను సర్పంచ్ ఆధ్వర్యంలో వలంటీర్‌లకు అందజేసి ఘనంగా సన్మానించే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్యదర్శి బాబురావు, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్‌లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు పచ్చ జెండా



అజెండాలోని అంశాలను చదువు

అద్దంకి: స్థానిక మునిసిపల్ కౌన్సిల్ హాలులో బుధవారం మునిసిపల్ చైర్మన్ లక్కెనబోయిన ఎస్తేరమ్మ అధ్యక్షతన నిర్వహించిన సాధారణ సమావేశంలో పాలక వర్గం అభివృద్ధి పనులకు పచ్చ జెండా ఊపారు. మునిసిపల్ కమిషనర్ టి. రవికుమార్ ఆధ్వర్యంలో అజెండాలోని అంశాలను సీనియర్ అసిస్టెంట్ అర్జునరావు చదివి వినిపించగా, అన్ని అంశాలను ఆమోదిస్తున్నట్లు చైర్మన్ ప్రకటించారు. సమావేశంలో మేనేజర్ శ్రీదేవి, వైస్ చైర్మన్లు దేశు పద్మేశ్, కె. అనంతలక్ష్మి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



ముగిసిన ఖోఖో వేసవి శిక్షణ శిబిరం



శిక్షణలో పాల్గొన్న క్రీడాకారులు

జె.పంగులూరు: స్థానిక పంగులూరు మాగుంట సుబ్బరామిరెడ్డి, బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాలలో గత నెల రోజుల నుంచి ఖోఖో క్రీడాకారులకు వేసవి విక్షణా శిబిరం నిర్వహించారు. బుధవారం రాష్ట్ర ఖోఖో కార్యదర్శి మేకల సీతారామిరెడ్డి ఆధ్వర్యంలో ముగింపు కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఈనెల 1 నుంచి 31వ తేదీ వరకు వేసవి శిక్షణ శిబిరం జరిగినట్లు తెలిపారు. 135 మంది క్రీడాకారలు శిక్షణ తీసుకున్నారన్నారు. కోచ్‌గా పీడీలు బి. ఖాశీవిశ్వనాథ్‌రెడ్డి, బి. రమాదేవి, పీఈటీలు కె. పెరిరెడ్డి, ఆర్. వెంకటేష్, పి. సావిత్రమ్మ పాల్గొన్నారు. 200 కోచింగ్ క్యాంప్‌లు నిర్వహణకు మాజీ శాసన సభ్యుడు బాచిన చెంచుగరటయ్య, ఏపీ శాప్ నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య, గ్రామస్తుల సహకారం మరువలేనిదన్నారు. 200 క్యాంప్‌నకు క్రీడా శాఖ మంత్రి రోజా, ఏపీ శాప్ ఎండీ కె. హర్షవర్ధన్, బాపట్ల కలెక్టర్ పి. రంజిత్ బాషా పంగులూరు రావటం చాలా సంతోషంగా ఉందన్నారు. మాగుంట ట్రస్ట్ చైర్మన్, ఎంపీ శ్రీనివాసుల రెడ్డి, బిల్డింగ్ దాత బాచిన వెంకట్రావు సతీమణి బాచిన కామేశ్వరమ్మకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఈ క్యాంప్‌లో 3 వ తరగతి చదువుతున్న విద్యార్థి సూర్ని లక్ష్మీప్రతాప్‌రెడ్డి కోచింగ్ తీసుకున్నాడు. తల్లిదండ్రులు విద్యార్థికి ఉన్న క్రీడా మక్కువను గుర్తించి కోచింగ్‌కు పంపించారు.

అట్రాసిటీ కేసుపై డీఎస్పీ విచారణ

బల్లికురవ: మండలంలోని వేమవరంలో కులంపేరుతో దూషించిన ఘటనపై బుధవారం బాపట్ల డీఎస్పీ టి. వెంకటేశ్వర్లు విచారణ చేపట్టారు. ఏప్రిల్ 8న గ్రామానికి చెందిన ఒడిస్సా తిరుపతి నాయక్ గ్రానైట్ డస్ట్ పోసుకుని గ్రామంలోకి వెళుతుండగా ఉమామహేశ్వరరావు.. నాయక్‌ను కులం పేరుతో దూషించి దుర్భాషలాడిన ఘటనపై కేసు నమోదైంది. డీఎస్పీ ఘటనా ప్రదేశం, గ్రామం, కాలనీలో విచారణ చేపట్టారు. 2017లో జరిగిన జంట హత్యలకు సంబంధించి గ్రామంలో జరుగుతున్న పోలీస్ పికెటింగ్ పరిశీలించారు. సీఐ ప్రభాకర్, బల్లికురవ ఎస్సై వి. వేమన పాల్గొన్నారు.

బైక్ పై నుంచి పడి వ్యక్తికి గాయాలు

అద్దంకి: కుక్క అడ్డు రావడంతో బైక్‌పై నుంచి ప్రమాదవశాత్తు జారి పడి వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని చక్రాయపాలెం అద్దంకి-నార్కెట్‌పల్లి రాష్ట్రీయ రహదారిలో బుధవారం జరిగింది. అందిన సమాచారం మేరకు గుజరాత్‌కు చెందిన సయ్యద్‌సాట్ ఒంగోలులో కంపెనీలో పని చేస్తుంటాడు. ఈ క్రమంలో అతను బుధవారం బైక్‌పై హైదరాబాద్ బయలుదేరాడు. చక్రాయపాలెం సమీపంలోకి రాగానే కుక్క అడ్డురావడంతో బైకు అదుపు తప్పింది. దీంతో కిందపడి తీవ్ర గాయాల పాలయ్యాడు. స్థానికుల సమాచారం మేరకు 108 సిబ్బంది క్షతగాత్రుడిని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.